ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 ; కనిష్ఠం 18.7



యూరియా కొరత లేకుండా చూడాలి

సదాశివనగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా కొరత లేకుండా అధికారులు కృషి చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల స్థాయి బీఎంఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, ఏవో ప్రజాపతి, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో పండిస్తున్న సోయా పంట

వరి నాట్లు వేస్తున్న దృశ్యం

పత్తి పంట సాగు చేస్తున్న దృశ్యం

విస్తారంగా..
ఆరుతడి పంటలు!

- జిల్లాలో ఇప్పటికే 50 శాతం మేర సాగైన పంటలు
- లక్ష్యానికి చేరువలో పంటల సాగు
- మొక్కజొన్న, పత్తి, సోయా, వరి పంటల వైపే రైతుల మొగ్గు
- జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- ఇందులో అత్యధికంగా సోయా 57,802 ఎకరాల్లో వేసిన నాట్లు
- 40,600 ఎకరాల్లో వరి సాగు
- సాధారణ వర్షపాతం నమోదు

కామారెడ్డి, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో ఆరుతడి పంటలు ఇప్పటికే విస్తారంగా సాగు చేస్తున్నారు. దీనికి తోడు వరి నాట్లు సైతం జోరందుకున్నాయి. పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. గత 20 రోజుల కిందట వరి సాగు చేయాలా వద్ద అనేదానిపై సందిగ్ధంలో ఉన్న రైతన్నలు కురుస్తున్న ముసురు మోస్తరు వర్షాలతో ఆశలు రేకెత్తిస్తున్నాయి. రైతులు పంటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. రైతులు సాధారణ విస్తీర్ణంలో 50 శాతం మేర పంటలు వేశారు. ఈనెల చివరికల్లా మిగితా 50 శాతం వరకు పంటలు సాగయ్యే అవకాశం ఉన్నాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత సీజన్ మాదిరిగానే ఈ సీజన్ సైతం కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ప్రధాన ప్రాజెక్టలతో పాటు చెరువుల్లోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతున్నాయి. పలు ప్రాంతాల్లోని వాగులు జలకళను సంతరించుకుంటున్నాయి. వర్షపాతం సైతం సాధారణం కంటే ఎక్కువే నమోదైంది. దీంతో వానాకాలం సాగుపై ఆశలు సజీవంగా మారాయి.

జిల్లాలో పంటల సాగు ఇలా..

జిల్లాలో వానాకాలం సీజన్‌లో ఇప్పటి వరకు రైతులు సుమారు 2 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా సాధారణ సాగు 5.30 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు సుమారు 50 శాతం మేర పంటలు సాగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, పత్తి, సోయా, కందులు, మినుములు, పెసర్లు, వరి పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 3.20 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 40,600 ఎకరాలలో వరినాట్లు పడ్డాయి. ఈ నెల చివరికల్లా మరిన్ని వరినాట్లు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొక్కజొన్న 38,500 ఎకరాలలో సాగయింది. సోయాబిన్ 57,802 ఎకరాలలో, పత్తి 23,157, కందులు 10,965 ఎకరాలలో, మినుములు 950, పెసర్లు 600, జొన్న 30 ఎకరాలలో పంటలు సాగయ్యాయి.

వలసకూలీలతో నాట్లు

గత మూడు సంవత్సరాలుగా వానాకాలం సీజన్‌లో జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి వెతుకుంటూ వరి నాట్లకు కూలీలు వలస వస్తున్నారు. జిల్లాలోని బాన్సువాడ, నస్రూల్లాబాద్, బీర్కూర్, బిచ్కుంద, ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, కామారెడ్డి, మాచారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లో వలస కూలీలు వరి నాట్లు వేస్తున్నారు. ఇక్కడి మధ్యవర్తులు కొందరు బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు ఎకరాన రూ.5,500ల నుంచి రూ.6,500ల వరకు వలస కూలీలకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉండే కూలీలకు కూడా డిమాండ్ పెరిగింది. గతంలో రూ.300ల నుంచి రూ.400ల వరకు ఉండే కూలీ ప్రస్తుతం రూ.500ల నుంచి రూ.600ల వరకు చెల్లిస్తున్నారు. మగ కూలీలకు రూ.700ల నుంచి రూ.800ల వరకు ఇస్తున్నారు. దీంతో పాటు జిల్లాకు సరిహద్దులో ఉన్న సిద్దిపేట, సిరిసిల్ల, మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి పొరుగు గ్రామాలకు వరినాట్లు వచ్చి కూలీలకు రవాణా చార్జీలు అదనంగా చెల్లిస్తున్నారు. రైతులు మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో నాట్లలో వేగం పెరిగిందని చెబుతున్నారు.

యూరియాకు డిమాండ్

జిల్లా వ్యాప్తంగా ఈఏడాది వానాకాలం సీజన్‌లో రైతులు వరి పంట సాగుకు మొగ్గు చూపుతుండడంతో యూరియాకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీంతో రైతులు యూరియాను తీసుకెళ్లడానికి ఆయా ప్రాంతాల్లో ప్రాథమిక సహకార కేంద్రాలు, డీసీఎంఎస్‌లు, ప్రైవేట్ డీలర్ల వద్దకు వస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగానే అధికారులు యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ డిమాండ్ ఉందో గమనిస్తు యూరియాను సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అదనంగా యూరియాను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయాధికారులు చర్యలు చేపడుతున్నారు.

సాధారణ వర్షపాతం నమోదు

పక్షం రోజుల కిందట జిల్లాలో లోటు వర్షపాతం ఉంటూ వచ్చింది. అయితే గత 10 రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వర్షపాతం లోటు నుంచి సాధారణ వర్షపాతానికి చేరింది. జిల్లా వ్యాప్తంగా గత జూన్ నుంచి ఇప్పటి వరకు 434.2 మి.మీల వర్షం కురిసింది. పిట్లం, పెద్దకొడప్‌గల్ మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. మిగితా అన్ని మండలాల్లో జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్, ఎల్లారెడ్డి, లింగంపేట, గాంధారి, రాజంపేట, భిక్కనూర్, కామారెడ్డి, రామారెడ్డి, మాచారెడ్డి, పల్వంచ మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

(మిగతా 8వ పేజీలో)

వ్యాధుల కాలం.. జర భద్రం

- అప్రమత్తతే శ్రీరామ రక్ష
- పరిసరాల పరిశుభ్రతను పాటించేలా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు
- అపరిశుభ్రత వల్ల దోమకాటుకు గురి కావాల్సిందే..
- నీటి నిల్వలు లేకుండా చూసుకుంటూనే దోమల నియంత్రణ



7

బీమాతో రైతన్నల కుటుంబాలకు ధీమా

- 2018 నుంచి రైతు బీమా పథకం అమలు
- ఇప్పటి వరకు జిల్లాలో 8432 కుటుంబాలకు పరిహారం
- బాధిత కుటుంబాలకు రూ.441 కోట్లకు పైగా అందజేత



7

ప్రభుత్వ విద్య.. ప్రగతికి మెట్టు

- బలపడుతున్న ప్రభుత్వ విద్య
- ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడులపై చూపు



7

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులు రాకుండా కట్టుదిట్టమైన పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్, మండల అధికారులతో మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున చిత్తడి వాతావరణంలో సూక్ష్మ క్రిములు వృద్ధి చెంది వ్యాధులను వ్యాపింప చేస్తాయని తెలిపారు. మున్సిపల్, అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలైన మాచారెడ్డి, అన్నారం ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రెగ్యులర్‌గా ఫాగింగ్ చేయాలని, ఆయిల్‌బాల్స్ వేయాలని, నీరు నిల్వ ఉండకుండా గుంతలను పూడ్చాలని తెలిపారు. డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. అపరిశుభ్రమైన తాగునీరు వల్ల డయేరియా లాంటి కేసులు వస్తాయి కాబట్టి తాగునీటి ట్యాంకులను క్లోరిన్‌తో శుభ్రం చేయాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో వర్షాకాలంలో సాధారణంగా ప్రభావం చూపే జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులకు మందులతో పాటు అత్యవసర మందులు, పాము కాటు, కుక్కకాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలో 29 లక్షల మొక్కలు నాటేందుకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, వర్షాలు కూడా కురుస్తున్నందున ఆలస్యం చేయకుండా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పది, పదిహేను రోజుల్లోగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుటకు చర్యలు తీసుకొని నాటిన మొక్కల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షం నీటి సంరక్షణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను సకాలంలో అందించాలని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే పరిష్కరించడానికి వీలైన దరఖాస్తులు అన్నింటిని 20లోగా పరిష్కరించాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చూడాలని, నకిలీ మందులు, నకిలీ విత్తనాలు, కాల పరిమితి దాటిన మందులు అమ్మకుండా టాస్క్‌ఫోర్స్ టీం ఫర్టిలైజర్

(మిగతా 8వ పేజీలో)

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- రూ.250 కోట్ల నిధుల మంజూరుకు మంత్రి అంగీకారం



మంత్రి, అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

కామారెడ్డి, జూలై 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సెక్రెటేరియట్‌లో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అధికారులతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమావేశం అయ్యారు. నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.250 కోట్ల నిధుల మంజూరు కోరగా మంత్రి అంగీకరించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా హ్యామ్‌లో నిర్మించబోయే 12 వేల కిలో మీటర్ల రోడ్ల అభివృద్ధి ప్రాజెక్ట్‌లో నియోజకవర్గంలోని రోడ్లను చేర్చాలని, కేకేవై రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా గాంధారి- నిజాంసాగర్ రోడ్డు వయా లింగంపల్లి, లింగంపేట-గాంధారి రోడ్డు వయా మోతె, గుర్జాల్, ఎన్‌హెచ్-44- గాంధారి వయా తిప్పారం, ఎల్లారెడ్డి-గండివేట్ వయా వెల్లుట్ల, కరీంనగర్-కామారెడ్డి- ఎల్లారెడ్డి రోడ్డు, ఎన్‌హెచ్-44 - తాడ్వాయి వయా టెక్రియాల్, లింగంపేట - పొల్కంపేట రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. రోడ్ల విస్తరణపై గాంధారి- నిజాంసాగర్, తాడ్వాయి వయా టెక్రియాల్, మాల్తుమ్మెద- గాంధారి వయా మెంగారం, ఎల్లారెడ్డి - గండివేట్ వయా వెల్లుట్ల, లింగంపేట - గాంధారి వయా నల్లమడుగు, రామలక్ష్మణ్‌పల్లి సింగిల్ రోడ్డు నుంచి డబుల్ రోడ్ల విస్తరణ చేపట్టాలని కోరామన్నారు.

ఈత మొక్కలు పంపిణీ చేసిన ఎక్సైజ్ అధికారులు

పెద్ద కొడప్‌గల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బేగంపూర్ గ్రామంలో బుధవారం బిచ్కుంద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు గౌడ కులస్తులకు ఈత మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు ఈత మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. స్వచ్ఛమైన కల్లును అందించాలనే ఉద్దేశ్యంతో ఈత మొక్కలను పంపిణీ చేశామని, గౌడ కులస్తులు ఈత మొక్కలు తమ పొలాల్లో గెట్ల వెంబడి నాటుకుని చెట్లను కాపాడుకోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



కామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘ నాయకులు

కామారెడ్డి టౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా టీయూసీఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు ఉరితాళ్లుగా తయారు చేశారని అన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్న ఈ స్థితిలో అసంఘటిత రంగంలో పనిచేసే హమాలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి లేదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల స్థితి గతులు ఆలోచించి ఇచ్చినటు వంటి జీవోను తక్షణమే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి అనిస్, పార్టీ నాయకులు పరమేష్, కిషోర్, లక్ష్మీనారాయణ, లింబాద్రి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా నాయకులు సాయికుమార్, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు



సామాజిక తనిఖీ చేపడుతున్న అధికారులు

- సామాజిక తనిఖీల్లో బయటపడ్డ అవినీతి
- తండ్రికి బదులు మైనర్లతో ఉపాధి పనులు
- అధికారుల సంతకాలు లేకుండా మస్టర్లు
- నేమ్ బోర్డు బిల్లులు వ్యక్తిగత ఖాతాల్లోకి
- నిర్లక్ష్యంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు

రాజంపేట, జూలై 9(ఆంధజ్యోతి): ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో అవినీతి, అక్రమాలు బయటపడ్డాయి. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 4వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీలు ఏపీడీ వామన్‌రావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో పలు అవకతవకలు బయటపడ్డాయి. పనులు చేయకుండా పనులు చేసినట్లు చూపించడం, ఒకే కుటుంబంలో పెద్ద సంఖ్యలో జాబ్‌కార్డులు సృష్టించి వారి పేరు ఉపాధి పనులు చేయకుండా చేసినట్లు చూపించి డబ్బులు డ్రా చేయడం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఉపాధి హామీ పనులు జరిగిన చాలా గ్రామాల్లో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌లు తమ చేతివాటాన్ని ప్రదర్శించినట్లు తనిఖీల్లో అర్థమవుతోంది. ఆయా గ్రామ సెక్రెటరీలు కూడా పని తీరులో నిర్లక్ష్యం వహించినట్లుగా సామాజిక తనిఖీల్లో బయటపడినట్లు తెలిసింది. కొన్ని గ్రామాల్లో తల్లిదండ్రులకు బదులుగా మైనర్లతో ఉపాధి పనులు చేయించి మస్టర్‌లలో సంతకాలు చేస్తున్నారని, వారం పనులు చేసిన కూలీల మస్టర్‌లు మండల అధికారులు సంతకాలు లేకుండా బిల్లులు మంజూరు చేస్తున్నారని ఉపాధి పనుల్లో అవకతవకలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గత సంవత్సరం కూడా తనిఖీలు కాగితాలకే పరిమితమయ్యాయే కానీ క్షేత్రస్థాయిలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. నేమ్‌బోర్డుకి సంబంధించిన డబ్బులు గ్రామ పంచాయ

(మిగతా 8వ పేజీలో)

పొల్కంపేట పాఠశాలలో మొక్కలు నాటిన డీఎల్‌పీవో

లింగంపేట, జులై 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొల్కంపేట పాఠశాలలో బుధవారం వన మహోత్సవంలో భాగంగా డీఎల్‌పీవో సురెందర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మొక్కలు మానవ మనుగడ చెట్లపైనే ఆధారపడి ఉందని సమయానికి వర్షాలు పడాలన్నా, వాతావరణ కాలుష్యం కాకుండా ఉండాలన్నా, ఆక్సిజన్ అందాలన్నా వృక్షాలు అవసరమని ప్రతీ ఒక్కరు వృక్షాలను నరకడం మాని మొక్కలను నాటాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు సురేష్‌లతో పాటు పంచాయితీ కార్యదర్శి అశ్వక్‌లతో పాటు గ్రామస్థులు విద్యార్థులు ఉన్నారు.

'నిఘా పెంచి నేరాల నివారణకు చర్యలు చేపట్టాలి'

కమ్మర్‌పల్లి, జూలై 9: (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నిఘాపెంచి నేరాల నివారణ చర్యలు చేపట్టాలని, గ్రామాలో చట్టాలపై అవగాహన పెంచాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన ఆయన స్టేషన్ రికార్డులు, కేసుల వివరాల నమోదు రిజిస్టర్లను, నిత్యకార్యకలపాల నమోదు పరిశీలించారు. నేరాల నియంత్రణ విషయమై సిబ్బందికి తగు సూచనలు, మార్గదర్శకాలు చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను ఏసీపీ పరిశీలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆర్మూర్ రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో బుధవారం ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ సుర్భిర్యాల జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కాశిరెడ్డి పెద్ద గంగారెడ్డి, గడ్డం నర్సారెడ్డి, తొర్తి గంగయ్య, సాగర్, సాయిరెడ్డి, సందీప్, మెట్టు రవి పాల్గొన్నారు.

ఇంటింటా సర్వేతో లబ్ధిదారులకు న్యాయం

ఏర్గట్ల, జులై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో ఇంటింటా సర్వేచేసి ప్రతీ ఇంటికి లబ్ధి చేకూరేలా చేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ అన్నారు. కార్యక్రమంలో రేండ్ల రాజారెడ్డి, గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, బద్దం లింగారెడ్డి, ముస్కు మోహన్, సున్నపు అంజయ్య, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

పీఆర్సీ నివేదిక తెప్పించి అమలు చేయాలి

వేల్పూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల వేతన సవరణకు సంబంధించి పీఆర్సీ కమిషన్ నివేదిక తెప్పించి అమలు చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పచ్చలనడ్కుడ, కొత్తపల్లి, వాడి, మోతె, వేల్పూర్, వెంకటాపూర్, కుకునూర్, అంక్సాపూర్ తదితర పాఠశాలలను ఆయన సందర్శించి డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ విజయ్‌కుమార్, జిల్లా డీటీఎఫ్ ఉపాధ్యక్షులు దాసు, పెంటన్న, కార్యదర్శి మదర్, తది తరులున్నారు.

మండల అధికారుల సమీక్ష సమావేశంలో ఎంపీడీవో

కమ్మర్‌పల్లి, జూలై 9: (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా ఆవాజ్ యోజన పథకంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు సకాలంలో పూర్తిచేయాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజాశ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యలయంలో మండల ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీవో సదాశివ్, ఏపీవో విద్యానంద్, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితర గ్రామస్థాయి అధికారులుపాల్గొన్నారు

మోర్తాడ్‌లో ఎస్సై రాముని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మోర్తాడ్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామును స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గిర్మాజి గోపి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, భూపతి, కడపటి రాజేశ్వర్, గిర్మాజి గంగాధర్, గుర్రం అశోక్, జక్కం అశోక్ లు ఉన్నారు.

పేదలకు సరుకుల పంపిణీ

కమ్మర్‌పల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క పుట్టినరోజును కమ్మర్‌పల్లి మండల ఐకేపీ సిబ్బంది, గ్రామ మండల సమాఖ్య సభ్యులు ఆదర్శవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఐకేపీ ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీఎం కుంట గంగారెడ్డి ఆధ్వర్యంలో మండల ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీలు భాగ్యలక్ష్మీ, పిర్య, చౌట్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమ్ముల రాజేందర్, కుంట ఆనంద్, రవిందర్ పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటుకు అధికారుల అంగీకారం

ఆర్మూర్ టౌన్ , జూలై 9 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ ప్రాంతంలో కబ్జాకు గురైన కెనాల్ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ట్రెంచ్‌కట్ చేయించింది. ఈ నేపథ్యంలో అదే మార్గంలో రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వీడీసీ సభ్యులు తహసీల్దార్ సత్యనారాయణతో విన్నవించగా మున్సిపల్ కమిషనర్ రాజుతో ఫోన్‌లో మాట్లాడి రైతుల కోరిక మేరకు తాత్కాలికంగా రోడ్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. అధికారులను కలిసిన వారిలో అల్లూరి పెద్ద భూమన్న, వెంకట్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, విద్యాసాగర్‌గౌడ్, ఇట్టెడి సంతోష్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, అబి షేక్, నరేష్‌గౌడ్‌లు ఉన్నారు.

'జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశానికి తరలిరండి'

రుద్రూరు,జూలై9(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నితిన్ పటేల్, ఉపాధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేది శుక్రవారం రోజున బాన్సువాడలోని శ్రీనివాస గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షప్రక్ నిసార్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కోటగిరి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన మేకల గంగారాం(27) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. మృతుడి అన్న లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హంగర్గలో ఉచిత వైద్య శిబిరం

కోటగిరి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని హంగర్గలో బుధవారం స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్థులకు సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో లోలశంకర్, వైద్యులు ఇర్ఫానోద్దీన్, అఖిల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉదయ్ భాస్కర్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రుణాలను వినియోగించుకోవాలి

కోటగిరి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి ఐకేపీ ఏపీఎం బస్వంత్ రావు సూచించారు. మండలంలోని ఎత్తొండ, సుద్దులం, అడ్కాస్‌పల్లి, పొతంగల్ మండలంలోని కొల్లూర్‌తో పాటు పలు గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కోటగిరిలో సీనియర్ మహిళ సంఘం సభ్యురాలు రమణమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం సభ్యులు, ఐకేపీ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కోటగిరి, జూలై9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాలలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులు 40 మందికి బ్యాగులతో పాటు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, లంచ్‌బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు నవీన్, ప్రకాష్ పటేల్, విలాస్, జగదీష్, శ్యామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

బోధన్‌రూరల్,జూలై9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ విధానాలపై వ్యతిరేక అలంభిస్తుందని నిరసనగా చేపట్టిన బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైందని కార్మిక సంఘాల నాయకులు మల్లేష్, శంకర్ గౌడ్, వరదయ్య, చక్రపాణిలు అన్నారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా బ్యాంకులు సైతం సమ్మెలో పాల్గొన్నాయి. కార్యక్రమంలో నాయకులు వరదయ్య, చక్రపాణి, దాల్‌మల్క పోశెట్టి, ఈర్షద్‌బీ, నాగమణి, మక్కయ్య, రెహానా బేగం, గంగామణిలతో కార్మిక సంఘాల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

నందిపేట్ : గ్రామ పం చాయతీ ఉద్యోగులు, కార్మికులు నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూని యన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రంజిత్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజన్న, దేవన్న, పద్మ, కారోబార్ ప్రశాంత్, గంగగౌడ్, భాస్కర్, నరేష్, పోశెటి పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎల్లయ్య, సుధాకర్, బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సూర్యశివాజీ, అర్వింద్, దేవన్న మాట్లాడారు.

మోర్తాడ్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని నిజామాబాద్, కామారెడ్డి మాస్ లైన్ జిల్లా నాయకులు డి. కిషన్, సత్తెమ్మ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై టీయూసీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సత్తెమ్మ, మండల నాయకులు దశరత్, మాజీద్, చిన్నక్క, గంగు, నాగమణి, రాజేశ్వర్, దుర్గయ్య, సువర్ణ, రవి, రాజు, గజానంద్, భాజన్న, పాల్గొన్నారు.

మెండోర :రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు పోచంపాడ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపి విధులను బహిష్కరించినట్లు జేఏసీ నాయకులు సతీష్, రఫీక్ దేవరాజ్ తెలిపారు. కార్యక్రమంలో మహిపాల్, గంగాధర్, హన్మంత్‌షిండే, శ్రీనివాస్, హేమలత, శృతి, శ్రీకాంత్, సురేష్, సందీప్, వినోద్, జగదీష్, పాల్గొన్నారు.



సమ్మె సందర్భంగా ర్యాలీ దృశ్యం

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట బుధవారం సీఐటీయుసీ పిలుపు మేరకు గ్రాపంచాయితీ పారిశుధ్య, పంచాయతీ కార్మికులు ఒకరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయుసీ నాయకులు అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 చట్టాలను పునరుద్దరించాలని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమండ్ చేశారు.

రుద్రూరు : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని నిరసిస్తూ బోధన్ పట్టణంలో బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ మండలం నుండి గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, బీడీ కార్మికులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఏరియా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ పాల్గొన్నారు.

కోటగిరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు గంగాధర్, రాజు, దత్తు, ఫారూఖ్, వీరేశం, రాజేశ్వరి, లింగం, లింగామణి, స్వప్న పాల్గొన్నారు.

వేల్పూర్ : వేల్పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సీఐటీయూసీ పిలుపు మేరకు మధ్యాహ్న భోజన కార్మికులు ఒకరోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూసీ నాయకులు బానుచందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 చట్టాలను పునరుద్దరించాలని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు భానుచందర్, బి. లత, మల్లేష్, అర్చన, రమ్య, భూలక్ష్మీ, లక్ష్మీ, మండల పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ : దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు పని గంటలు తగ్గించి కనీస వేతనం రూ. 26వేలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భీమ్‌గల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి బడాభీమ్‌గల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ఐఎఫ్‌టీయూ నాయకులు అల్తాఫ్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు, సీఐటీయూ నాయకులు షంషుద్దీన్, అంగన్‌వాడి నాయకులు యమున, జ్యోతి, ప్రమీలా, చంద్రకళ, భాగ్యలక్ష్మీ, మహేందర్, పోషన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ : ఆలూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకే మూసివేశారు. వివిధ పనుల నిమిత్తం పరిసరా గ్రామాల ప్రజలు కార్యాలయానికి రాగా మూసివుండడంతో అవక్కాయ్యారు. కార్యాలయం తలుపులు మూసి ఉండడంతో నిరాశగా వెళ్లిపోయారు.

ఆర్మూర్ టౌన్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విదనాలను అవలంబిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను, పవర్ సెక్టార్‌లను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జాతీయస్థాయి సమ్మెకు రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఆర్మూర్ డివిజన్ ఇంజనీరింగ్ ఆఫీస్ ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ నరందర్ నాయక్, కన్వీనర్ సల్లా శ్రీనివాస్, డీఈ రాజేశ్వర్‌రావ్, ట్రాన్స్‌కో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



పోచంపాడ్‌లో విధులు బహిష్కరించిన విద్యుత్ ఉద్యోగులు

ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): భావితరాల భవిష్యత్తు కోసం ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండలం దేగాంలో రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీతచెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగ పుత్ర సభ్యులకు గంగమ్మ ఆలయ నిర్మాణానికి టీటీడీ నుంచి మంజూరైన రూ.10 లక్షలు ప్రొసి డింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అంజిరెడ్డి, ఎంపీడీవో గంగాధర్, గౌడ సం ఘ సభ్యులురాజాగౌడ్, సందీప్‌గౌడ్, శ్రీని వాస్‌గౌడ్, కనకగౌడ్, సుదర్శన్‌గౌడ్, పాల్గొన్నారు. దేగాం గ్రామంలో గంగపుత్రుల కులదైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10 లక్షలు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేయించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిలకు జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బింగి పెంట య్య, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి, ధన్యవాదాలు తెలిపారు.



దేగాంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాల నిమిత్తం నిధులు మం జూరు చేయాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు డి.లక్ష్మణ్, జీవీ ఆర్‌చారి, రాజ్‌కు మార్, డి.లక్ష్మణ్‌లు వినతిపత్రం అందజేశారు. అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఉపాధ్యా యులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని కలిసి పెర్కిట్ పాఠశాలలో విద్యార్థులకు నూతన గదుల నిర్మాణం, బాలురకు టాయిలెట్స్ నిర్మించాల్సి ఉందని ఇందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పాఠశాలలో మౌలిక వసతులు తనవంతు సౌకర్యం అందజేస్తానన్నారు.

బోధన్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

- 47 ద్విచక్ర వాహనాలు, 5ఆటోలు సీజ్
- బోధన్ ఏసీపీ శ్రీనివాస్

బోధన్‌రూరల్,జూలై9(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో బుధవారం సాయంత్రం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా 47 ద్విచక్ర వాహనాలతో 5ఆటోలు సీజ్ చేయడం జరిగిందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీపీ ఆదేశాల మేరకు శక్కర్‌నగర్‌లో ప్రతి ఇంటిని తనిఖీ చేశామని, ఎలాంటి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె ఇళ్లల్లో ఉన్న వారి ఆధార్ కార్డులను పరిశీలించామన్నారు. ఇళ్లలో ఉన్న వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. అక్రమ కార్యకలాపాలకు కళ్లెం వేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్‌లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూరు సీఐ, పట్టణ ఎస్ఐలతో పాటు రూరల్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన కేంద్ర బృందం

జక్రాన్‌పల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రపోషణ అభియాన్ పథకం కింద మండలంలోని మునిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్రబృందం అధికారులు సందర్శించారు. బుధవారం మునిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేం ద్రాల్లో కేంద్ర బృందం అధికారులు, కేంద్ర పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ శ్రీసుప్రతిం, బట్టాచార్య రాష్ట్ర పరిశీలకుడు మర్విన్ పరిశీలించారు. కేంద్ర పోషణ అభియాన్ పథకం కింద రాష్ట్రంలోనే జిల్లాలోని జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి, ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామాలను ఎంపిక చేశారు. కేంద్ర బృందం అధికారుల వెంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎం. చిన్న సాయిరెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారిణి రసులబి, సీడీపీవోలు భార్గవి, జ్యోతి, సూపర్‌వైజర్లు సునంద, రాంబాబు తదితతరులున్నారు



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కేంద్ర బృందం అధికారులు

పల్లె దవాఖానాతో మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే

ముప్కాల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలకు మెరు గైన వైద్యం అందించేందుకు గత ప్రభుత్వ హయాం లో పల్లె దవఖానాలకు శ్రీకారం చుట్టారని మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ముప్కాల్ మండల కేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవఖానా, బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, బద్దం ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు సామ వెంకట్‌రెడ్డి, వెంకటేష్, ఎంఆర్‌వోలు శ్రీధర్, మోయినోద్దిన్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లుపాల్గొన్నారు. మండల కేంద్రంలో వేముల ప్రశాంత్‌రెడ్డికి కేజీబీవీ నూతన పాఠశాలను ప్రారంభించాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వినోద బుధవారం వినతిపత్రం అందజేశారు. మెండోర: గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మి కురాలు మీరాబాయితో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మాజీ మం త్రి ఎమ్మెల్యే వేమూరి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభిం చారు. బుధవారం మండ లంలోని సోన్‌పేట్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన నెహ్రూనగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించా రు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్, డీసీసీబీ డైరెక్టర్ నాగంపేట్ శేఖర్, మాజీఎంపీపీ సుకన్య కమలాకర్, మాజీ జడ్పీటీసీ తలారి గంగాధర్, నవీన్‌గౌడ్, మచ్చర్ల రాజారెడ్డి, గోలి ప్రకాష్, బాబా, దేవేందర్, అక్తర్, పాల్గొన్నారు. మండలంలోని సోన్‌పేట్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో తాజా మాజీ ఉపసర్పంచ్ చిన్నోళ్ల రమేష్, మాజీ ఎంపీటీసీ మాడుగుల నాగలక్ష్మీ, తోపారం హన్మాండ్లు రాకేష్, ముత్యం, సాగర్ తదితరులు న్నారు.



దవఖానా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భీమ్‌గల్ రూరల్ : మండలంలోని సికింద్రా పూర్ పరిధిలోని పెద్దమ్మకాడి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం ప్రారం భించారు.

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌ను మత్స్యకారుల సంఘ భవనం నుంచి ఖాళీ చేయమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

హరితహారంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

ఎడపల్లి, జులై 9(ఆంధ్రజ్యోతి) : హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డీఆర్‌డీఏ పీడీ సాయాగౌడ్ అన్నారు. ఎడపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో గల హనుమాన్ ఆలయ ఆవరణలో హరితహారంలో భాగంగా బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధి హామీ ఏపీఎం శ్రీవాణి, ఈసీ శరత్, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి, క్షేత్ర సహాయ కు రాలు సుచరిత, రైతులు కొప్పుల గంగాధర్, రాములు, మురళి ఉన్నారు.

రెంజల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ప్రభుత్వం నిర్వహించనున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద మొక్కలు నాటి స్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సీహెచ్ రాములు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారు ఈ మొక్కలను నాటారు. కార్యక్రమంలో సందీప్, సాయి, అన్వేష్, దీపక్ తదితరులున్నారు.

రుద్రూరు : రాణంపల్లి క్యాంప్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ ఎండీ జలీల్ ఉద్దీన్ మాట్లాడుతూ రాణంపల్లి క్యాంప్‌లో సుమారు వెయ్యి ఈత మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.చంద్రశేఖర్, కానిస్టేబుళ్ల ఎం.శ్రీనివాస్, ఆర్.దీపక్, గౌడ సంఘం నాయకులు డీ.వెంకాగౌడ్, సుదర్శన్ గౌడ్, గంగారాం పటేల్, గాండ్ల ఎర్రన్న పాల్గొన్నారు.

'రోడ్లను కాపాడుకోవాలి'

ఏర్గట్ల, జులై 9 (ఆంధ్రజ్యోతి): కేజ్‌వీల్ ట్రాక్టర్లను రోడ్లపై నడిపి రోడ్లను పాడు చేయవద్దని ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని ట్రాక్టర్‌ల యజమానులు, పలు రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మన రోడ్లను మనమే కాపాడుకోవాలని, కేజ్‌వీల్ ట్రాక్టర్లు రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో నడపొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మోర్తాడ్‌లో కరెంట్ షాక్‌తో గేదె మృతి

మోర్తాడ్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎలాలవాడ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్‌తో పాడిగేదె మృతి చెందింది. స్థానిక కుర్మ మహేష్‌కు చెందిన పాడిగేదే మేత మేస్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ తీగ తగలడంతో మృతి చెందిందని బాధితుడు తెలిపారు. ఈ గేదె మృతివాల్ల లక్షల 50వేలు నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు సందర్శించి బాధితుడితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

ఎడపల్లి, జులై09(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో బుధవారం ఒకేషనల్ కోర్సులో భాగంగా విద్యార్థినులు వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల/కళాశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన ఒకేషనల్ కోర్సులో భాగంగా విద్యార్థినులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ పాఠశాల ఆవరణలోని క్షేత్రంలో క్షేత్రస్థాయిలో విద్యార్థులతో వరినాట్లు వేయించామన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు. పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

రెంజల్,జూలై9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్‌లు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు కీటక జనిత వ్యాధులు, దోమల నివారణ, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి ఆవరణలో ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై బీరు సీసాతో దాడి

నవీపేట,జూలై9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఎస్‌కే సాదక్ అలీ అనే యువకుడిపై బిల్లి రాకేష్ అనే యువకుడు బీరుసీసాతో దాడి చేసి గాయపర్చాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. స్థానిక బిల్లి నరేష్‌కు చెందిన మేకలను సాదక్ అలీ మేపేవాడని అన్నారు. మంగళవారం అభంగపట్నం శివారులో బిల్లి నరేష్ కుటుంబ సభ్యులు వన భోజనానికి వెళ్లగా సాదక్ అలీ సైతం వన భోజనానికి వెళ్లాడని అన్నారు. బిల్లి రాకేష్ మద్యం మత్తులో అకారణంగా సాదక్ అలీని దూషించి తలపై బీరు సీసాతో దాడి చేశాడని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మేకల మందను నిలుపకుండా చూడాలని వినతి

నవీపేట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే మేకల సంత జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల ఎదురుగా మేకల మందలను నిలుపకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాథోడ్ గోవింద్‌నాయక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో నాగనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. మేకల సంత రోజున పాఠశాలల ఎదురుగా మేకల మందలను నిలిపిఉంచడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

మాంసం వ్యాపారులు పరిశుభ్రతను పాటించాలి

బోధన్‌రూరల్,జూలై9(ఆంధ్రజ్యోతి): మాంసం వ్యాపారులు తమ దుకాణ సముదాయాల్లో పరిశుభ్రతను పాటించాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని మాంసం దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాంసం దుకాణదారులను ఆయన పర్యవేక్షించారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్, మున్సిపల్ జవాన్ గోపి, మున్సిపల్ సిబ్బంది న్నారు.

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలి

జక్రాన్‌పల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఇస్తుందని ఎంపీడీవో సతీష్‌కుమార్ అన్నారు. ఇం దిర మహిళా శక్తి సంబురాల్లో భాగంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో మహి ళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై మహిళలకు సమావేశాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నసాయిరెడ్డి, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి అనిల్, మహిళ సంఘాల కో-ఆర్డినేటర్ గంగాధర్ పాల్గొ న్నారు.

వేల్పూర్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మికంగా చేపడుతున్న ఇందిర మహిళా శక్తి సంబురాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ జిల్లా ప్రాజెక్టు అధికారి సంధ్యారాణి, వేల్పూర్ మండల కేంద్రంలో బుధవారం మహిళాసంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆమె చర్చించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మాణిక్యం, సీసీలు రవి, మురళి, గ్రామ సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు

నవీపేట,జూలై9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నంలో బుధవారం పలువురు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు మెహందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఏర్గట్లలో శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల



పెచ్చులుడిపోయిన పైకప్పు

శిథిలావస్థలో పశు వైద్యశాల

● అత్యవసర సమాయాల్లో ఇబ్బందులు
● వర్షం పడితే ఆరు బయటే.. ● పట్టించుకోని అధికారులు

ఏర్గట్ల, జులై 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఆరుగాలం కష్టపడి పండించే అన్నదాతకు అన్ని కాలాల్లో తోడుండేది పశు సంపద, పంట సాగులో నష్టాలొచ్చినా.. పూట గడిచేందుకు దుక్కులు దున్నేందుకు పశువుల రైతన్నను అక్కున చేర్చుకుంటాయి. అందుకే రైతు దాన్ని పశువుగా కాకుండా ఇంటి మనిషిలా చూసుకుంటాడు. దానికేమైనా విలవిల్లాడి పోతాడు. జబ్బు నయం అయ్యే వరకు తీవ్ర ఆందోళనకు గురవుతాడు. అలాంటిది పశువులకు వైద్యం చేయించాలంటే పశు వైద్యశాలకు వెళ్లాల్సిందే. అయితే మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాల ఏళ్ల క్రితంది కావడంతో పశువైద్యశాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. ఏర్గట్ల మండలకేంద్రం అయినప్పటికీ పశు వైద్యశాల నూతన భవనానికి కానీ మరమ్మతులకు గానీ నోచుకోవడం లేదు.

శిథిలావస్థలో పశు వైద్యశాల..

మండల కేంద్రంలోని పశు వైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. అన్ని గదులలో పూర్తిగా పైకప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి దారుణంగా తయారయింది. దీంతో వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయి వైద్యులు ఆరు బయటే ఉంచి వైద్యం చేయాల్సిన పరిస్థితి. కనీసం వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. శిథిలావస్థలో ఉన్న భవనం స్థలంలో కొత్త భవనాలు నిర్మిస్తే ఇబ్బందులు కొంత వరకు తీరే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.

పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం..
రాజ్యలక్ష్మీ, పశువైద్యాధికారిణి, ఏర్గట్ల

శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల నూతన భవన నిర్మాణం, మరమ్మతులు ఎలాంటి సమాచారం లేదు. శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల వివరాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.





నిల్వ నీటిని పారబోస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



అపరిశుభ్రత వాతావరణంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వ్యాధుల కాలం.. జర భద్రం

● అప్రమత్తతే శ్రీరామ రక్ష
● పరిసరాల పరిశుభ్రతను పాటించేలా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు
● అపరిశుభ్రత వల్ల దోమకాటుకు గురి కావాల్సిందే
● నీటి నిల్వలు లేకుండా చూసుకుంటునే దోమల నియంత్రణ

కామారెడ్డి టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలమంటేనే వ్యాధుల కాలం. రోగులతో ఆస్పత్రులు కీటకిటలాడే సమయం. ఉన్నవి.. లేనివి అన్ని ఇప్పుడే విజృంభిస్తూ మనుషుల్ని అతలాకుతలం చేస్తుంటాయి. వాటిలో ప్రథమస్థానంలో ఉండేవి దోమకాటు రోగాలే. అందులో ప్రథమ స్థానంలో నిలిచేది మలేరియా వ్యాధి. ఈ వ్యాధి ఆడ ఎనాఫిలాస్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది. కాలువలు, చెరువులు, కుంటలు, పంట కాలువలు పొలాల్లో ఎక్కువగా వృద్ధి చెందుతాయి. ఇవి రాత్రి వేళ్లలో ఎక్కువగా కుడతాయి. దోమ కుట్టినప్పుడు నొప్పి,దద్దుర్లు వంటివి ఏర్పడతాయి. ఈ దోమ ప్రభావం ఎర్ర రక్త కణాలపై ఉండడంతో దీంతో 10 నుంచి 14 రోజుల పాటు జ్వరం వస్తుంది. రోజు విడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు ఉండి చలి జ్వరంతో తీవ్రంగా వణుకు వస్తుంది. ఒక్కోసారి మెదడు, కిడ్నీ, కాలేయాలను దెబ్బతీసే ప్రమాదం కూడా ఉంటుంది. దీనికి తోడు జిల్లాలో డెంగ్యు కేసులు ఆయా చోట్ల నమోదవుతున్నాయి. కలుషిత నీరు, నీటి నిల్వలు సైతం ఎక్కువగా ఉండడంతో డయేరియా లాంటి వ్యాధులు త్వరగా సంక్రమిస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చిన్నపాటి జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు ఉన్న వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో రోగాల వ్యాప్తి వాటికి గల కారణాలపై అవగాహనపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

దడ పుట్టించే డయేరియా

వర్షకాలంలో ఎక్కడ పడితే అక్కడ నీటి నిల్వలు ఉండడం ఈ నీరు తాగునీటి ప్రవాహాలలో కలవడంతో పాటు వాటిపై ఈగలు వాలి వ్యాధి కారకాలుగా మారుతాయి. ఇలా కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో ఎక్కువగా చిన్నపిల్లల్లో డయేరేయా దడపుట్టిస్తుంది. డయేరియా వస్తే వాంతులు,విరేచనాలు ఎక్కువగా అవుతూ కడుపు నొప్పి, దాహం వంటి లక్షణాలు కనిపిస్తాయి. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తాగునీటి పైపులైన్‌లు లీకేజీలు లేకుండా చూడాలి. భోజనానికి ముందు, మల విసర్జన తరువాత సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలి.

పగటిపూట కుట్టే దోమతో చికున్ గున్యా

ఏడిస్ ఈజిప్ట్ అనే ఆడ దోమ కుట్టడం ద్వారా చికెన్ గున్యా వస్తుంది. ఈ దోమ ఎక్కువగా పగటి పూట మాత్రమే కుడుతుంది. ఒళ్లు నొప్పులు, తీవ్రమైన కీళ్ల నొప్పులుంటాయి. మంచం కూడా దిగి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. జ్వరం తగ్గిన కూడా దాదాపు 45 రోజుల పాటు చేతులు కాళ్లలో తిమిర్లు,మంటలు, కీళ్లనొప్పులు ఉంటాయి. గత రెండు,మూడు నెలల నుంచి ఈ వ్యాధి భారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులలో చాలామంది చికిత్సలు తీసుకున్నారు.

దోమ కుట్టిన వారానికి డెంగీ వ్యాప్తి

ఈడిస్ ఈజిప్ట్ అనే టైగర్ దోమ మూలంగా డెంగీ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ దోమ కుట్టిన వారానికి డెంగీ లక్షణాలు కనిపిస్తాయి. ఎక్కువగా పగటిపూటే కుడతాయి. అపరిశుభ్రమైన నీటిలో వృద్ధి చెందుతాయి. మూతలు లేని నీళ్ల ట్యాంకులు,సిమెంట్,తారు రోడ్లపై నిలిచే నీటిలో,పూల కుండిల్లో, కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పల్లో నిల్వ ఉండే నీటిలో దోమ పెరుగుతుంది. డెంగీకి గురైన వ్యక్తులు ఎముకల్లోనూ, కండరాల్లో నూ, భరించలేని నొప్పి, శరీరంపై ఎర్రటి పొక్కులు వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మలవిసర్జన, కడుపునొప్పి తదితర లక్షణాలు ఉంటాయి. బీపీ తగ్గడంతో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుంది. జిల్లాలో డెంగీ కేసులు నమోదు మొదలైంది. నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లిలో ఈ వ్యాధి భారిన ఒకరు పడగా ఆ ప్రాంతమంతా అధికారులు దోమల నియంత్రణపై అవగాహన చేపట్టారు.

పందులను కుట్టిన దోమ కుడితే మెదడు వాపు

పందులకు కుట్టిన క్యులెక్స్ దోమ మనుషులను కుడితే మెదడువాపు వ్యాప్తి వస్తుంది. ప్రధానంగా పిల్లలకు ప్రాణాంతకంగా పరిణమించే అవకాశం ఉంటుంది.ఈ వ్యాధి వల్ల తీవ్రమైన తలనొప్పి, మెదడు పొరల్లో వాపు ఉంటుంది. కొన్నిసార్లు కోమాలోకివెళ్లె ప్రమాదం ఉంటుంది. శరీరంలో వణుకు, ఏదైనా ఒక భాగం చచ్చుబడిపోయే ప్రమాదం ఉంటుంది.పై అన్ని వ్యాదులకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా కారణమయ్యేవి దోమలే.


వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మార్జిన్ల వద్ద వేసే చెత్తను, మురికి కాలువలలో నీరు ఆగకుండా చూసుకొవాలి.
- చిరుతిండ్లకు దూరంగా ఉండాలి.
- ఈగలు,దోమలు వాలిన పదార్థాలను తీసుకోకూడదు.
- తాగేనీటిని కాచి చల్లార్చిన తర్వాత తీసుకోవాలి.
- ప్రదానంగా దోమలు కుట్టకుండా చూసుకోవాలి.
- ఇంట్లోకి దోమలు రాకుండా కర్టెన్లు, కిటికీలు మూసుఉంచాలి.
- రాత్రి నిద్రించే సమయంలో దుప్పటి శరీరం నిండుగా కప్పుకోవాలి.

కొండెక్కిన కొబ్బరి ఉత్పత్తులు..
వినియోగదారులపై అధిక భారం



కొబ్బరి బొండాలు ఆటోలో తరలిస్తున్న దృశ్యం



కిరాణ దుకాణంలో విక్రయిస్తున్న ఎండు కొబ్బరి



కొబ్బరి కాయలు

పెద్దకొడప్‌గల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): చాలా మంది భక్తులు ఉదయం లేవగానే స్నానాలు ఆచరించి, ఆ తరువాత మనస్సు ప్రశాంతత కోసం భక్తిగా దేవుని దర్శనం కోసం వివిధ ఆలయాలకు వెల్తారు. ఆ సమయంలో దేవుడిని నైవేద్యంగా కొబ్బరికాయను సమర్పించుకుంటారు. అటువంటి కొబ్బరి కాయ నేడు కొండెక్కి కూర్చుంది. ఇక దీంతో పాటుగానే బలహీనంగా ఉన్న వారు తొందరగా కోలుకునేందుకు, వారి శరీరంలో నీటి శాతం పెరగడానికి కొబ్బరి బొండాలు తాగాలని వైద్యులు సూచిస్తారు. అటువంటి కొబ్బరి బోండా నేడు చెట్టెక్కి కూర్చుంది. దీంతో పాటుగానే ప్రతీ ఇంటిలో మ హిళలు వంట గదిలో వివిధ రకాల నాన్‌వెజ్ వంటకాలు చేసే సందర్భంగా, ఇతర సమయాలలో కొబ్బరి కుడుకల పొడిని విని యోగిస్తారు, అటువంటి కొబ్బరి పొడి నేడు వంట గదిలోకి రావ డానికి భారంగా మారింది. ఇక వివిధ శుభకార్యాలలో ఓడి బియ్యం పోసే సమయంలో ఆనవాయితీగా కొబ్బరి కుడుకలను వినియోగి స్తారు. అటువంటి కొబ్బరి కుడుకలు ధర అమాంతంగా పెరిగి కిందికి దిగనని మారం చేస్తుంది. గతంలో సామా న్యుడికి అందు బాటులో ఉన్న కొబ్బరి ఉత్పత్తులు నేడు అమాంతంగా ధర పెరిగి సామాన్యుడిపై భారంగా మారింది. గతంలో రూ.15 నుంచి రూ.20లుగా ఉండే కొబ్బరి కాయ నేడు రూ.30లకు చేరింది. ఇక ఎండు కొబ్బరి గతంలో కిలో 160 రూపాయలుగా ఉండగా నేడు ఏకంగా రూపాయలు 2 వందలకు పైగా పెరిగి 4 వందలకు కిలోగా అయ్యింది. సామాన్యుడికి శక్తిని అందించే కొబ్బరి బొండాలు గతంలో రూ.30 ఉండగా నేడు ఒక్కటి రూ.50లకు పైగా అమ్ముతున్నారు. ఈ సంవత్సర కాలంలోనే కొబ్బరి ఉత్పత్తులకు సంబంధించిన వస్తువులపై ధరలు అధికంగా పెరగడం తో వినియోగదారు లకు భారంగా మారింది. దీంతో కొబ్బరి ఉత్పత్తులకు సంబంధించిన వస్తు వులు కొనాలంటే ప్రజలు జంకుతున్నారు.

ఇతర దేశాలకు ఎగుమతే ధరల పెరుగుదలకు కారణమా

తెలంగాణ రాష్ట్రం కొబ్బరి కాయలతో పాటు వాటి ఉత్పత్తులు కోసం ఆంధ్రప్రదేశ్ ఆధారపడి అక్కడి నుంచి దిగుమతులు చేసుకుంటుంది. కొన్నేళ్లుగా కొబ్బరికి సంబంధించి అన్ని వస్తువులు ఆంధ్ర నుంచే తెలంగాణకు వస్తున్నాయి. అయితే ఇటీవలి కాలంలో ఆంధ్ర ప్రదేశ్ నుండి కొబ్బరి ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుండటంతో వాటి ధరలు అమాంతంగా పెరుగుతున్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు. గతంలో ఆంధ్ర నుంచి తెలంగాణకు గాని ఇతర రాష్ట్రాలకు గాని కొబ్బరి కాయలను వందకు ఇంత ధర అని నిర్ణయించే అక్కడి వ్యాపారస్తులు నేడు కొబ్బరికాయలను కిలోకు రూ.30 నుంచి రూ.40లకు కిలో చొప్పున అమ్ముతున్నారని తెలంగాణ వ్యాపారస్థులు చెబుతున్నారు. దీంతో పాటుగానే ఆంధ్ర నుంచి తెలంగాణకు సరుకు తీసుకరావడం ట్రాన్స్‌పోర్ట్ కారణంగా కూడా ధరలు మరింత భారంగా మారాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. కొన్నినెలల కిందట కుంభమేళా సమయంలో ధరల పెరుగుదల ప్రారంభమై నేటి వరకు ధరలు తగ్గడం లేదని తెలంగాణ వ్యాపారస్తులు వాపోతున్నారు. దీంతో తమకు కొబ్బరి ఉత్పత్తులకు సంబంధించి వ్యాపారం కాస్త కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీమాతో రైతన్నల కుటుంబాలకు ధీమా

● 2018 నుంచి రైతు బీమా పథకం అమలు ● ఇప్పటివరకు జిల్లాలో 8432 కుటుంబాలకు పరిహారం
● బాధిత కుటుంబాలకు రూ.441 కోట్లకు పైగా అందజేత



పొలంలో దుక్కిదున్నుతున్న రైతన్న



రైతు బీమా ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న దృశ్యం(ఫైల్)

పెద్ద కొడప్‌గల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కుటుంబ పెద్దగా ఉన్న వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబ బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. అందులో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని ఆధారం చేసుకుని ఉన్న రైతు అనుకోకుండ మరణిస్తే ఆ బాధ ఇంకా తీవ్రంగా ఉంటుంది. దీనిని గుర్తించిన గత సర్కార్ రైతుల సంక్షేమం కోసం రైతు బీమా పథకం అమలు చేసింది. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం గత ఏడాది కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా బీమా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబంలోని నామినీకి 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ పథకం కింద 18 సంవత్సరాల వయస్సు నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులు. గతంలోనే ఈ పథకం కింద ఉన్న రైతులకు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఉచితంగా ప్రభుత్వమే బీమా చెల్లిస్తుంది. కొత్తగా భూమిని కొనుగోలు చేసే రైతుల కోసం ప్రభుత్వం ఆగష్టు నెలలో నమోదుకు అవకాశం కల్పిస్తారు. రైతు ఏ కారణంతో మరణించిన రైతు కుటుంబానికి పరిహారం అందజేయబడుతుంది. ఇందుకు సంబంధించి మరణించిన రైతు కుటుంబీకులు సంబంధిత వ్యవసాయాధికారికి పత్రాలు అందజేస్తే వారు క్లెయిమ్ కోసం పంపుతారు. అనంతరం ఇన్స్‌రెన్స్ కంపెనీ నుంచి పరిహారం రైతుకు సంబంధించిన నామినీ ఖాతాలో జమ చేస్తారు. గతంలో నామినీకి చెక్కులు అందజేసే పద్ధతి ఉండగా, రాను రాను నా మినికి కేవలం ప్రొసీడింగ్ మాత్రమే అందజేసి డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేస్తున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు 8432 కుటుంబాలకు ఆసరా..

కామారెడ్డి జిల్లాలో 2018 నుంచి పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 8432 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. దీంతో సుమారుగా మరణించిన రైతు కుటుంబాల నామినీ ఖాతాల్లో సుమారుగా రూ.441 కోట్లకు పైగా జమయ్యాయి. 2018 సంవత్సరంలో 792 రైతులు మరణించగా 792 కుటుంబాలకు, 2019 సంవత్సరంలో 884 మంది రైతులు మరణించగా 883 మందికి, 2020 సంవత్సరంలో 1615 మంది రైతులు మరణించగా 1615 మందికి, 2021 సంవత్సరంలో 1339 రైతులు మరణించగా 1337 మందికి, 2022 సంవత్సరంలో 1373 మంది రైతులు మరణించగా 1371 మందికి, 2023లో 1400 మంది రైతులు మరణించగా 1386 మందికి, 2024 సంవత్సరంలో 1228 మంది రైతులు మరణించగా నేటి వరకు 1048 మందికి పరిహారం అందజేసినట్లు వ్యవసాయాదికారులు తెలిపారు.

పరిహారం చెల్లింపులో కాస్త ఆలస్యం..

పథకం ప్రారంభమైన తొలినాళ్లలో మరణించిన రైతులకు సం బంధించిన పత్రాలు ఏఈవోలకు అందజేయగానే వారు ఎల్ఐసి వారికి పంపేవారు. దీంతో సంబంధిత రైతు నామినీ ఖాతాలో తొందరగా డబ్బులు జమయ్యేవి. కొన్నేళ్లుగా ఆలస్యంగా డబ్బులు జమ అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

రూ.441 కోట్లకు పైగా జమ చేశాం..
తిరుమల ప్రసాద్ జిల్లా వ్యవసాయాధికారి



జిల్లాలో పథకం ప్రారంభం నాటి నుంచి నేటి వరకు మరణించిన 8432 రైతులకు సంబందించిన నామినీ ఖాతాల్లో రూ.441 కోట్లకు పైగా జమ చేశాం. గతంలో ఈ పథకం కింద ఉన్న రైతులకు ప్రభుత్వమే బీమా చెల్లిస్తుంది. ఇక కొత్తగా వ్యవసాయ భూమి కొన్న రైతులకు ఈ నెల చివరి లోగా లేదంటే ఆగస్టు నెలలో నమోదుకు అవకాశం ఉంటుంది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సంబందిత గ్రామాలకు ఏఈవోలకు అందజేస్తాం.

ప్రభుత్వ విద్య.. ప్రగతికి మెట్టు

● బలపడుతున్న ప్రభుత్వ విద్య
● ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడులపై చూపు

భీమ్‌గల్ జూలై 9 (ఆంధ్రజ్యోతి): రమేష్ మీ పిల్లల్ని ఎక్కడ చదివిస్తున్నారు అని అడిగితే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతన్నారు అనే రోజులు నాడు, కానీ ఇప్పుడు మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అంటే ప్రభుత్వ బడులలో చదువుతున్నారని రోజులు వచ్చాయి. దీనికి కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రణాళికం సిద్ధం చేస్తై ఆ దిశగా ముందుకు వెళుతున్నాయి. ఇందులో భాగంగా పాఠశాలల్లో ఉచిత సౌకర్యాలు కల్పిస్తున్నాయి. ముందు ఆదేశానుసారం మండల కేంద్రాలలో ఎంఈవో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులుకు ప్రతీ నెల వృత్యాంతర శిక్షణను ఏర్పాటు చేస్తూ నాణ్యమైన, నైపుణ్యత గల విద్య అందించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే విద్య సంవత్సరం ప్రారం భానికి ముందు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతీ గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ విద్య ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేస్తూ పాఠశాలల్లో విద్యార్థులు చేర్పిస్తూ నాణ్యమైన విద్యను బోధి స్తున్నారు. ఇదేగాక ఆదర్శ పాఠశాలల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉచిత విద్యను అందిస్తుంది. పట్టణ కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాటలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేశారు.

ప్రభుత్వం వినూతన ప్రణాళిక ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యను బలోపేతం చేసేందుకు సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలను పాఠశాలలో ప్రవేశపెట్టారు. దీంట్లో భాగంగా మండలంలోని పల్లికొండ ప్రాథమిక పాఠశాలకు కేటాయించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాథమిక విద్య నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివితే మంచి భవిష్యత్తు ఉందని ప్రైమరీ విద్యనుంచే ప్రభుత్వ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రీ ప్రైమరీ బోధించేందుకు విద్య వాలంటీర్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం జీవో జారీ చేసింది.

ఆ పాఠశాలలు ఆదర్శం..

మండలంలోని పల్లికొండ, బెజ్జోరా ప్రభుత్వ పాఠశాలలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరం బెజ్జోరలో 27 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో అందరు ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో నుంచి 14 మంది విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు లభించింది. ఈ పాఠశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయుల సైతం తమ పిల్లాల్ని ఇదే పాఠశాలలో చదువు చెప్పించడం గమనార్హం. అలాగే పల్లికొండ పాఠశాలలో చదివిన ఎందరో మంది విద్యార్థుల సైతం బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి ఉన్నత చదువులు చదివి వివిధ రంగాలలో స్థిరపడ్డారు. ఇది గుర్తెరిగిన పక్క గ్రామాలైన పురాణిపేట్, బాచన్‌పల్లి, పిప్రి గ్రామాల విద్యార్థులను సైతం పల్లికొండ ప్రభుత్వ పాఠశాలలో చేరారు.

క్రీడలపై ప్రత్యేక దృష్టి..

విద్యార్థులకు నాణ్యమైన చదువుతుతో పాటు క్రీడలలో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రతీ పాఠశాలకు పీఈటీ, పీడీలను కేటాయించడంతో విద్యార్థులకు క్రీడలపై నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో ఆటలాడుతున్న విద్యార్థులు

జిల్లాలోని ఆదర్శం..

మంలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రవేశాలు అధిక సంఖ్యలో చేరడంతో జిల్లాలో ఆదర్శంగా నిలుస్తుంది. ఈ విద్యా సంవత్సరం 900 పై చిలుకు నూతన చేరికలు (అడ్మిషన్లు) కావడంతో జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారితో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలు బలోపేతం చేస్తున్నాం
- స్వామి, ఎంఈవో, భీమ్‌గల్



ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని పాఠశాలల బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం. ఉపాధ్యాయులకు నెలవారీ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక శిక్షణను అందజేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలలో చదివి మెడిసిన్ చేస్తున్నాను
- శివాణి, పల్లికొండ



మండలంలోని పల్లికొండ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదువకున్నాను. ఇంటర్మీడియట్ నిజామాబాద్‌లో చదివాను. 2022 సంవత్సరంలో సూర్యాపేటలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభిం చింది. ప్రస్తుతం ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాను. నాకు చదువు చెప్పిన గురువులు, నాయొక్క తల్లిదండ్రులు ప్రోత్సహించారు.

2025 - 26 భవిష్యత్తు ప్రణాళికపై చర్చ

బీర్కూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మహిళా శక్తి సంబరాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో మహిళలు ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి చర్చించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందించారు.

విస్తారంగా ఆరుతడి పంటల సాగు

(5వ పేజీ తరువాయి)

ప్రాజెక్టులు, చెరువుల్లోకి స్వల్పంగా వరద

జిల్లాలో రైతులు ఎక్కువగా వర్షాలు, చెరువులు, ప్రాజెక్టులపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తుంటారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులు, చెరువుల్లోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి గత మూడు రోజుల కిందట స్వల్పంగా వరద వచ్చి చేరింది. ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.814 టీఎంసీలో నీరు నిల్వ ఉంది. పోచారం, కౌలాస్ ప్రాజెక్టులు డెడ్ స్టోరేజీలోనే ఉన్నాయి. ఈ ప్రాజెక్టులోకి వరద వస్తే ఆయకట్టు రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉంటుంది.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

(5వ పేజీ తరువాయి)

షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. అధిక దిగుబడులతో రైతులకు లాభాలను ఆర్జించే పామాయిల్ తోటలను వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో నికిత, అదనపు కలెక్టర్ విక్టర్, చందర్‌నాయక్, డీఆర్‌డీవో పీడీ సురేందర్, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, డీపీవో మురళి, డీఏవో తిరుమల ప్రసాద్, డీఈవో రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలసదన్ భవన్ నిర్మాణ పనుల పరిశీలన

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో నిర్మాణం చేపడుతున్న బాలసదన్ భవన్‌ను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాలు కనుకున్నారు. త్వరగా బిల్డింగ్ నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వర్షకాలం దృష్ట్యా డిస్ట్రిక్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి ప్రమీల, దయానంద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సూపరింటెండెంట్ సంగమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు

(5వ పేజీ తరువాయి)

తీలో జమ చేయకుండా వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తున్నారని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధించిన రిజిస్టర్ల మెయింటెనెన్స్ లేకపోవడం గ్రామసభల్లో నామమాత్రంగా చూపించడం, మొక్కలు ఎక్కువ శాతంలో పెట్టడం వాటిని సంరక్షించకపోవడంతో మొక్కలు లేకుండా పోయాయి. ప్రతీ సంవత్సరం జరిగే సామాజిక తనిఖీల్లో అవినీతి బయటపడడం నామ మాత్రంగా మెమోలు అందజేయడంపై ప్రజాధనం వృథా అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిజాయితీగా కష్టపడ్డ కూలీలకు అన్యాయం జరుగుతుందని అసలు ఉపాధిహామీలో జరుగుతున్న అవినీతిని జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుని కూలీలకు న్యాయం చేయాలని కోరతున్నారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ శ్రీనివాస్, విజిలెన్స్ అధికారి ప్రశాంత్, ఎంపీడీవో రఘురాం, ఎస్‌ఆర్‌పీ ప్రదీప్, ఏపీవో శృతి, టీఏలు భాస్కర్,రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు

కామారెడ్డి రూరల్, జూలై 9: వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 18 నెలలు గడిచిన అర్హులైన వారికి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని అన్నారు. పెంచిన పెన్షన్ బకాయిలతో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే ఆగస్టు 13న సామాజిక ఉద్యమనేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగు, పెన్షన్ దారుల నిరసన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జీ మంతని సమ్యేల్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, షెక్ హుస్సెన్, నాయిమోద్దిన్, సుజాత, సాయిలు, పద్మారావు, లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అటవీచట్టాలపై గ్రామస్థులకు అవగాహన

రాజంపేట, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని శేర్‌శంకర్‌తండా గ్రామంలో బుధవారం అటవీశాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. డివిజన్ అటవీశాఖాధికారి పీవీ రామకృష్ణ అటవీచట్టాల ప్రయోజనాలను వివరించి చెట్లు, అడవి కాపాడడం మనందరి బాధ్యత అని అటవీభూములను అన్యాకృతం చేయకుండా హక్కుపత్రాలు ఉన్నవి సాగుచేసుకోవాలని తెలిపారు. కామారెడ్డి ఆర్‌డీఓ వీణ మాట్లాడుతూ కొత్తగా పోడుభూములు సాగుచేయవద్దని గ్రామం అభివృద్ధిచెందాలంటే అందరూ ఐక్యమత్యంతో ఉండి ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఎఫ్‌ఆర్‌ఓ రమేష్, డిప్యూటి ఎఫ్‌ఆర్‌ఓ శ్రీధర్, శిక్షణ అధికారి బాబా, ఎలక్ట్రిసిటి ఏఈ నాందేవ్, అటవీ సిబ్బంది ముబషిర్, చారి, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల పార్టీ కమిటీపై గాంధీభవన్‌లో చర్చ

కామారెడ్డిటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కాంగ్రెస్ మండల పార్టీ కమిటీల ఏర్పాటుపై బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సమావేశమైనట్లు జిల్లా అధ్యక్షుడు కైలాస్‌శ్రీనివాస్‌రావు తెలిపారు. ఏ పార్టీకైన మండల కమిటీలు బలం చేకురుస్తాయనే ఉద్దేశంతో మండలంలోని అన్నిస్థాయిల కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషిచేసేలా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ అజ్మత్ హుస్సేన్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ , పీసీసీ ఉపాధ్యక్షుడు బండిరమేష్, పీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్, అబ్జర్వర్ వేణుగోపాల్‌యాదవ్, యాదయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

దోమకొండ, జూలై 09(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన మద్దుల సత్యనారాయణ ఈ నెల 4న హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ సమావేశానికి వెళ్లి గుండెపోటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది గ్రామానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయనను బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, గొట్టిముక్కల గ్రామ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, అబ్రబోయిన రాజేందర్, పూలబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ నాయకులు కీలకపాత్ర పోషించాలి

భిక్కనూరు, జూలై 09(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్‌కాంగ్రెస్ నాయకులు కీలకపాత్ర పోషించి మెజార్టీ సీట్లు సాధించేలా కృసిచేయాలని అసెంబ్లీ ఇంచార్జి సాయిబాబా, జిల్లా అధ్యక్షుడు మధు అన్నారు. బుధవారం భిక్కనూరు మండలకేంద్రంలో యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటీవ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియూత్ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. సోషల్‌మీడియా విభాగం మరింత వేగంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరాం వెంకటేష్, తుడుం ప్రదీప్, నాయకులు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మికలోకం



బాన్సువాడలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



ఎల్లారెడ్డి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , జూలై 09 (ఆంధ్రజ్యోతి) : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు కదం తొక్కారు. సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం నుండి అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు , గ్రామపంచాయతీ కార్మికులు , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన రహదారి గుండా సాగుతూ సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఖలీల్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచన పెట్టుబడిదారుల కోసమేనని , కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని 14 గంటలు పనిచేసేలా చూస్తోందన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు , మున్సిపల్ కార్మికులు , ఆటో యూనియన్ నాయకులు , కార్మికులు తదితరులున్నారు.

ఆస్పత్రి ముందు కార్మికుల ధర్నా...

ప్రభుత్వం తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా బుధవారం ఆస్పత్రి కార్మికులు ధర్నా చేపట్టారు. కార్మిక చట్టాలను కాలరాస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుబాస్‌రాములు , కార్మికులు తదితరులున్నారు.

ఎల్లారెడ్డి రూరల్ : గత 22ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని సోమార్‌పేట్, మౌలాన్‌ఖేడ్, కళ్యాణీ, వెల్లుట్ల, భిక్కనూరు, మీసంపల్లి, తదితర గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం తహసీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చిన్నచితక కారణాలతో డ్వాక్రా గ్రూపుల పేరుతో ఆనాటి నుండి పనిచేస్తున్న కార్మికులను తొలగించడానికి ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. అలాంటి ఆలోచనలను మానుకోవాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రింకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదని సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని విర మించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.10వేల వేతనం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందాలంటే స్లాబ్ రేటు రూ.25 ఇవ్వాలని, లేదంటే నిత్యావసర సరుకులు ఇవ్వాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోఫియా, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి, మండల అధ్యక్షురాలు హేమలత, రాజేశ్వరీ, అంజవ్వ, నాగమణి పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన ఏజన్సీల సమస్యలు పరిష్కరించండి

నిజాంసాగర్ : మండలంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ఏజన్సీ కార్మికులు బుధవారం మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ కార్మికుల మండల అధ్యక్షురాలు మల్లవ్వ మాట్లాడుతు దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు తాము సమస్యల పరిష్కారానికి మద్దతు అందజేశామని తెలిపారు. ఏజన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం తమకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఏజన్సీ కార్మికులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

పెద్ద కొడప్‌గల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కార్మికులు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతు గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు కార్మికులకు 10వేల వేతనం చెల్లించడంతో పాటు, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటుగానే కార్మికులకు 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఇక విద్యార్థులకు నాణ్యతగా పౌష్టికాహారం అందించాలంటే స్లాబ్ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు విద్యాసంవత్సరంలో 10 నెలల వేతనం ఇస్తున్నారని, అలాకాకుండ 12 నెలల వేతనం అందించాని డిమాండ్ చేశారు. అంతేగాక ప్రతి పాఠశాలలో వంటగది నిర్మాణం, వంట పాత్రలు, తాగునీరుతో పాటు ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులందరికి భీమా కల్పించాలని డిమాండ్ చేశారు.

దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

భిక్కనూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బహుజన శ్రామికవర్గ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మె బుధవారం విజయవంతమైనట్లు తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దరాములు అన్నారు. బుధవారం భిక్కనూరు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రోజాకు బీఎల్‌టీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేస్తూ, బీడీ పరిశ్రమపై విధించిన ఆంక్షలను ఎత్తివే యడంతో పాటుగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామి, సిద్దరాములు, బాబు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ కమలాకర్, కోచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలను అక్కడి ప్రభుత్వం ప్రైవేటికరణ వైపు మార్చేదిశగా అడుగులు వేస్తుండడంతో అక్కడి విద్యుత్ ఉద్యోగులు 220 రోజులుగా చేపట్టిన నిరసన కార్యక్రమాలకు మద్దతుగా తాము నిరసన తెలిపామని అన్నారు. దేశంలో ఉన్న 25 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు ఏకమై పోరాడుతామని తెలిపారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటికరించాలని చూస్తే ఊరుకునేది లేదని ఎలాంటి సమ్మెలకైన సిద్దమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఇలు కిరణ్‌చైతన్యమల్లేష్, శ్రీనివాస్,మోహర్‌బాబా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


సబ్‌కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

బీర్కూర్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ

బీర్కూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠ శా లలో బుధవారం ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌లకు చెందిన భౌతిక రసా యన, జీవశాస్త్ర, గణితం బోధించే ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన నిపుణులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సిద్ది రామ య్య, ఎంఈవో వెంకన్న, ప్రధానోపాధ్యయులు రాధాకృష్ణ, ఆటల్ తిం కటింగ్ ల్యాబ్ ఇంచార్జీ రామాంజనేయులు, ఉపాధ్యాయలు శివరాం, క్యాకయ్య సంజీవ్ రెడ్డి, జయశ్రీ, లక్ష్మి, భరత్ తదితరులు పాల్గొన్నారు

44 వాహనాలకు జరిమానా

బీర్కూర్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ గ్రామ శివారులో ని భైరాపూర్ కూడలి వద్ద బుధవారం ఏఎస్సై అమృత ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటించని 44 వాహన చోదకులకు జరిమానాలు విధించారు . అలాగే మద్యం తాగి వాహనాలు నడిపించిన ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. పెండింగ్ చలాన్లు 6 వేలు కట్టించినట్లు ఏ ఎస్సై తెలిపారు.

దగ్గి ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం


దగ్గి పాఠశాలను ప్రారంభిస్తున్న డీఈవో రాజు

సదాశివనగర్, జూలై 9(ఆంధ్రజ్యోతి): 15సంవత్సరాలుగా మూతపడిన మండలంలోని దగ్గి పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ కల్వరాల్ కాం ప్లెక్స్ పరిధిలోని దగ్గి పాఠశాల మూతపడడానికి కారణాలు విశ్లేషించి ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సీఆర్పీ సహకారంతో గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడి విద్యార్థులు వచ్చే విధంగా చేయడం అభినందనీయమన్నారు. దగ్గి నుంచి 5కిలోమీటర్ల దూరం ప్రైవేటు పాఠ శాలకు వెళ్తున్న విద్యార్థులు వారి పరిస్థితిలో ఇబ్బందులను దృష్టిలో ఉం చుకుని పాఠశాలకు కావాల్సిన మౌలికవసతులను విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక తోడ్పాటుతో పాఠశాలను ప్రారంభించామన్నారు. వివిధ ఉపాధ్యాయ సం ఘాలు విద్యార్థులకు కావాల్సిన బూట్లు, బ్యాగులు, యూనిఫాం, పుస్తకా లను, నోట్‌బుక్కులు అందజేయగా వారిని అభినందించారు. తమ గ్రామా నికి పాఠశాల తిరిగి ప్రారంభం కావడం, విద్యార్థులకు వసతులు కల్పించ డం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో యోసఫ్, గాదారి రాజారెడ్డి, చింతల లింగం, సంతోష్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రామేశ్వర్‌పల్లిలో రోడ్డు పనులు పున:ప్రారంభం


మండలంలోని రామేశ్వర్‌పల్లిలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం.

భిక్కనూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం నుంచి రాజంపేట మండలకేంద్రం వరకు నిర్మిస్తున్న రోడ్డువిస్తరణ పనులను బుధవారం మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ భిక్కనూరు నుంచి రాజంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు గతకొంతకాలంగా నిలిచిపోయి ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారిందన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు ప్రారంభించేలా కృషిచేశాడని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

4 కొత్త సబ్‌స్టేషన్ల మంజూరు

● కామారెడ్డి ఎస్ఈ శ్రవణ్‌కుమార్

కామారెడ్డిటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి సర్కిల్ పరిధిలో 4 కొత్తసబ్‌స్టేషన్‌లు మంజూరు అయ్యాయని కామారెడ్డి ఎస్ఈ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఇందులో రెండు సబ్‌స్టేషన్‌ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో, మహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలం కొత్త సబ్‌స్టేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ఇండోర్ సబ్‌స్టేషన్‌మంజూరు కాగా టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో సబ్‌స్టేషన్ టెండర్లు జరుగుతున్నాయని తెలిపారు.అవసరం ఉన్నమేరకు కొత్తగా సబ్‌స్టేషన్‌లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లో ఓల్టేజి సమస్య ఉండదని, సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్‌ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు. పొడవాటి ఫీడర్లు ఉండవని, ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు. ఉన్న సబ్‌స్టేషన్లపై లోడ్ భారంతగ్గుతుందని, తద్వారా మెరుగైన నిరంతరాయ సరాఫరా అందించగలుగుతామని తెలిపారు. నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి ఈ నూతన సబ్‌స్టేషన్‌లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సాగు,గృహ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్‌స్టేషన్‌లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలను వివరించండి

● జుక్కల్ మాజీఎమ్మెల్యే షిండే

మద్నూర్, జూలై 09 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని జుక్కల్ మాజీ శాసనసభ్యులు పేర్కొన్నారు. మద్నూర్ మండల కేంద్రంలో డోంగ్లి, మద్నూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఆ పార్టీకి దూరం అవుతున్నారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు ఐక్యంగా ఉండి బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి కృషిచేయాలని సూచించారు. ప్రజలకు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీపై ఇంక నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని రాబోయే ఎన్నికల్లో ప్రజల నుంచి చూస్తామని అన్నారు. పార్టీకి కట్టుబడి ఉన్నవారిని స్థానిక ఎన్నికల్లో నిలబెట్టాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మద్నూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బస్సీపటేల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పాకలి విజయ్,నాయకులు గోవింద్, మైనారిటీ నాయకులు సుల్తాన్, డోంగ్లి నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

సినిమా గైడ్ కామారెడ్డి




కామారెడ్డి

దర్శన్ - కన్నప్ప
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేరులు

బాన్సువాడ

మహేశ్వరి - తమ్ముడు
వెంకటేశ్వర - మార్గన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

